తేది.11-11-2021

# తెలంగాణ ప్రభుత్వము

## జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం, కామారెడ్డి.

# పత్రికా ప్రకటన

## జాతీయ యువజన అవార్డులకు ధరఖాస్తులు ఆహ్వానం.

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2019-20 సంవత్సరానికి గాను అందించే జాతీయ యువజన అవార్డుల ఎంపికకు అర్హులైన యువతీయువకులు (15-29 సంవత్సరముల మధ్య వయస్సు గలవారు) మరియు రిజిస్ట్రేషన్ యాక్ట్ – 1860 ప్రకారం రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న యువజన సంఘాల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. జాతీయ యువజన అవార్డు క్రింద వ్యక్తి గత విభాగంలో రూ.1,00,000/- ల నగదు, ప్రశంసా పత్రం అందజేస్తారు. ఉత్తమ యువజన సంఘాలకు రూ.3,00,000/- ల నగదు, ప్రశంసా పత్రం అందజేస్తారు.

కాబట్టి అర్హులైన యువతీయువకులు మరియు యువజన సంఘాల నిర్వాహకులు తాము గత 3 సంవత్సరాలలో వారు స్వచ్ఛందంగా నిర్వహించిన కార్యక్రమం, జాతి నిర్మాణానికి మరియు సమాజసేవలో వారు పాల్గొన్న/నిర్వహించిన కార్యక్రమాల వివరాలు సంబంధిత వెబ్ సైట్ https://innovate.mygov.in/national-youth-award-2020 ద్వారా తగిన పత్రములతో (Documents) తేది:19-11-2021 లోపు నమోదు చేసుకోగలరు మరియు అట్టి నమోదు చేసుకున్న సమాచారమును జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం(రూమ్.నెం.223), సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కామారెడ్డి నందు సమాచార నిమిత్తం సమర్పించగలరు.

దరఖాస్తు నమూన, నమోదు చేసుకొనుటకు మరియు తదితర వివరములకు https://innovate.mygov.in/national-youth-award-2020 నందు పరిశీలించి దరఖాస్తు చేసుకోగలరు.

For జిల్లా యువజన మరియు క్రీడల అధికారి,
కామారెడ్డి.